నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
ఆదివారం 6 జులై 2025 - పేజీలు 8






## సత్తెనపల్లిలో యథేచ్ఛగా...

# రేషన్ దందా..!!

పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో రేషన్ మాఫియా అడ్డగోలుగా చెలరేగిపోతోంది. అక్రమ రేషన్ వ్యాపారం చేసే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినా ఈ దందా ఆగటం లేదు. అధికారులు, అధికార పార్టీ నేతలు, రేషన్ మాఫియా తో చేతులు కలిపి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకొని వార్నింగ్ ఇచ్చినా అక్రమ వ్యాపారుల తీరు మారక పోగా ఇంకా జోరుగా అక్రమ బియ్యం వ్యాపారం చేస్తున్నారు. వైసీపీ నేతలను మించి బరితెగింపుకు తెదేపా నేతలు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. రేషన్ కార్డు హెూల్డర్ల దగ్గర నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి రాత్రికి రాత్రి రహస్యంగా ఉన్న మిల్లులోకి తరలించి వాటికి పాలిష్ పెట్టి ఎగుమతి కేంద్రాలకు తరలిస్తున్నారు.ఈ అక్రమ బియ్యం అమ్మకాల వ్యాపారంలో పౌర సరఫరాలు, మండల సివిల్ సప్లై అధికారులు, తాసిల్దార్లు, తెదేపా నాయకులు ఎవరి పాత్ర వాళ్ళు పోషించి తిలా పాపం తలా పిడికెడు చొప్పున పంచుకుంటున్నారని వార్తలు వినవస్తున్నాయి. సత్తెనపల్లికి సమీపంలో ఒక రైస్ మిల్లు వ్యాపారి గత ప్రభుత్వ హయాంలో వందలాది టన్నుల బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. అతనిపై గతంలో విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులుగా కో కొల్లలుగా కేసులు నమోదు చేశారు. ఆ మిల్లును అప్పట్లో ఏ అధికారి సీజ్ చేయలేదు.కొన్ని 6 ఏ కేసుల నుండి అతను బయటపడ్డాడని తెలిసింది. 6 ఏ కేసులకు కూడా రేషన్ మాఫియా గ్యాంగ్ భయపడటం లేదు. దీంతో ఈ ప్రాంతంలో రేషన్ మాఫియా ఎంతగా చెల రేగిపోతోందో ఇట్టే అవగతం అవుతోంది..

- సత్తెనపల్లి మేజర్ న్యూస్



- తనిఖీలు మరిచిపోయిన అధికారులు.
- బియ్యం సొమ్ము ఫిఫ్టీ..ఫిఫ్టీ
- సత్తెనపల్లి కేంద్రంగా చెలరేగిపోతున్న బియ్యం రాకెట్
- బతుకుదెరువు కోసం ఇళ్ల దగ్గర, కేజీ రెండు కేజీలు కొనేవాళ్ళను సైతం బెదిరిస్తున్న రేషన్ మాఫియా.
- కార్డ్ దారులు, ఎక్కడ దొరికితే అక్కడే, ప్రజా పంపిణీ బియ్యం కొంటున్న అక్రమార్కులు.
- రెవెన్యూ సిబ్బంది పనితీరుపై మండిపడుతున్న ప్రజలు
- ఆ రేషన్ మాఫియాకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు
- మంత్రి తనిఖీ చేసి, భారీ మొత్తంలో బియ్యాన్ని పట్టించినా, అదే తీరు అదే జోరు.

పేదవాడు కడుపునిండా అన్నం తినాలని సదుద్దేశంతో ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని రాబందుల్లా కాజేస్తున్నారు కొందరు వ్యాపారులు. పేదల కోసం ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని విదేశాల్లో అమ్ముకోటానికి తరలిస్తున్నారు. గతంలో పలుమార్లు రేషన్ బియ్యం పక్కదారి పడుతూ దొరికిన సంఘటనలు కోకొల్లలు. గత కొన్ని నెలల క్రితం సాక్షాత్తు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సత్తెనపల్లిలో రెండు మిల్లులలో తనిఖీలు చేసి సీజ్ చేసిన నేటికి ఆ పరిస్థితులలో ఎటువంటి మార్పు లేదు. అధికారుల సహకారం అండదండలతో సత్తెనపల్లి ప్రాంతంలో యదేచ్ఛగా రేషన్ బియ్యం తరలిస్తున్నారు .కొందరు అక్రమార్కులు. బియ్యానికి బదులు డబ్బులు ఇవ్వడం బహిరంగ రహస్యమే, అలాకాకుండా రేషన్ దుకాణాల నుండి ఇదే బియ్యం పక్కదారి పడుతున్నాయంటు వార్తల్లో నిజమెంతో అధికారులే తేల్చాలి. ప్రభుత్వాలు మారిన వ్యాపారులు మారిన, మారని రేషన్ బియ్యం దందా, పార్టీ ఏదైనా మాకు అడ్డే లేదంటున్న అక్రమార్కులు. ప్రభుత్వాలు ఎన్ని కేసులు పెట్టిన ఎంత సరుకు సీజ్ చేసిన ఎన్ని లారీలు పట్టుకున్న ఏమాత్రం తగ్గకుండా అక్రమ బియ్యం వ్యాపారం చేస్తునే ఉన్నారు కొందరు వ్యాపారాలు. ఇది ఏ స్థాయిలోకి వెళ్ళిందంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పేదల బియ్యం అక్రముగా తరలిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నాడాంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ రేషన్ బియ్యం పుల్ స్టాప్ పెట్టలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమముగా తరలిస్తున్నట్లు తెలిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని అధికారులకు మిగతా 3వ పేజీలో




## జలవనరుల శాఖపై

# సీఎం చంద్రబాబు సమీక్ష



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 15న హంద్రీనీవా మెయిన్ కెనాల్ ద్వారా జీడిపల్లికి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఫేజ్-2 పనులు పూర్తి చేసి జులై 31 నాటికి పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా నీళ్లు అందించాలన్నారు. ఈ మేరకు కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సమీక్ష నిర్వహించారు. గాలేరు-నగరి ద్వారా కడపకు నీళ్లు ఇచ్చేందుకు పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పోలవరం ఎడమ కాల్వ పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2026 జూన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లివ్వాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది నీటి ప్రవాహాలు ఆశాజనకంగా ఉన్నాయన్న చంద్రబాబు.. అత్యుత్తమ నీటి నిర్వహణ ద్వారా ప్రతి చుక్కా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీటి లభ్యత – అవసరాలను లెక్కించి వాటర్ ఆడిట్ చేపట్టాలని సూచించారు.



# జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన వచ్చిందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ తెలిపారు. మొత్తం 10734 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 1077 సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు 9580, ప్రీ లిటిగేషన్ కేసులో 77 ఉన్నాయని తెలిపారు. జాతీయ న్యాయ చరిత్రలోనే ఇది ఒక్క మైలు రాయి అన్నారు. వాహన ప్రమాదాలకు సంబంధించి దాఖలైన 3పెద్ద కేసులలో నష్ట పరిహారం కింద రూ.3.20 కోట్లు బీమా కంపెనీలు చెల్లించాయని చెప్పారు. పిడుగురాళ్లలో సౌజన్య హాస్పిటల్ నిర్వహిస్తున్న డాక్టర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన భార్య రూ.5 కోట్లు నష్టపరిహారం కోరుతూ కోర్టులో పిటిషన్ వేసింది. ఈ కేసులో ప్రమాదానికి కారణమైన వాహనం యొక్క ఇన్స్యూరెన్స్ కంపెనీ అయిన టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరఫున లీగల్ మేనేజర్ రొక్కం గాయత్రి కుమారి, కోర్టులో ఆ కంపెనీ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ఎస్ఏ ఖాదర్‌లు ప్రత్యేక చొరవతో బాధితులతో జరిపిన చర్చల్లో 1.40 కోట్లు నష్టపరిహారం చెల్లించేందుకు రాజీ కుదిరింది. మరో వాహన ప్రమాదం కేసులో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చనిపోగా ఆయన భార్య, ఇతర వారసులు నష్టపరిహారం కోసం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో టాటా ఏఐజి ప్రతినిధులతో పాటు న్యాయవాది కె.శ్రీనివాసరావు జరిపిన మిగతా 3వ పేజీలో

## సీనియర్ సిటిజన్స్ సలహాల కోసం 7న నగరపాలక సంస్థలో సమావేశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** లిగుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన హరిత వాతావరణం అందించడానికి మిషన్ గ్రీన్ అమలు, వీధి వ్యాపారులకు జోన్ల ఏర్పాటు అంశాల పై స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్ సూచనలు, సలహాలు కోసం ఈ నెల 7వ తేదీ(సోమవారం) మధ్యాహ్నం 3:30 గంటలకు నగరపా లక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. నగరంలోని స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమావేశంకు హాజరై తమ సూచనలు అందించాలని ఆయన కోరారు.

## మన్నవ గ్రామ సర్పంచ్‌ని పరామర్శించిన అంబటి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల పొన్నూరు రూరల్ మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు కుటుంబ సభ్యుల చేతిలో హత్యయత్నానికి గురైన మన్నవ గ్రామ సర్పంచ్ బొనిగల నాగ మల్లేశ్వరరావు నీ గుంటూరు రమేష్ హాస్పటల్లో శనివారం పలువురు పరామర్శించారు. మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి , పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ,తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు తదితరులు. పరామర్శించి హత్యాయత్నానికి గల కారణాలు తెలుసుకొని నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ఎంత కష్టమైనా తోడుంటాం..

### అనారోగ్య బాధితులకు రూ. 5 లక్షల ఎల్ఓసీ చెక్కు అందించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అనుకోని కష్టం ఎదురైనా, అనారోగ్యం చుట్టుముట్టినా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు తోడుగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని రైలు పేటకు చెందిన దొరడ్ల లక్ష్మీ కుసుమ వాణి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరారు. ఆమె వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి రావడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ క్రమంలో వారు స్థానిక ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించి ఆదుకోవాలని వేడుకున్నారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నసీర్ ఆమె వైద్య ఖర్చు నిమిత్తం రూ.20 లక్షలు మంజూరు చేయించారు. ఈ చెక్కును శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ అనారోగ్య బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు తమను సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ దేవుడిలా ఆదుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఆర్ఐ మహిళను మోసం చేసిన పెదకూరపాడు టిడిపి నేత

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఎన్నారై మహిళను పెదకూరపాడు టిడిపి నేత మోసం చేశారని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, కార్యదర్శి లోకేష్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పెదకూరపాడు ఎమ్మెల్యే పేరు చెప్పి అమరావతి కేంద్రంగా దందాలు కొనసాగుతున్నాయి. ఫేక్ డాక్యుమెంట్ లతో ఎన్ఆర్ఐ మహిళకు పొలం అమ్మే కుట్ర జరిగింది.16 లక్షల అడ్వాన్స్ నగదు తీసుకున్న టిడిపి నేత పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా డొంక తిరుగుడు మాటలు చెబుతున్నారని ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అనుమానంతో ఎన్ఆర్ఐ మహిళ ఆరా తీయగా ఆ పొలం డాక్యుమెంట్లు నకిలీ పత్రాలుగా గుర్తించడం జరిగింది. పత్రాలు ఇచ్చిన రైతును కలవగా మా భూమి అమ్మలేదని సమాచారము అందింది.విషయం బయటపడటంతో ఆ టిడిపి నాయకుడిని మహిళ నిలదీసింది. అయినా అతను నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆమె టిడిపి అధినేతకు ఫిర్యాదు చేశారు.

# డెయిన్‌ల పూడిక పనులు పక్కాగా జరగాలి

### ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో చేపట్టిన మేజర్, మైనర్ డ్రైన్లలో చేపట్టిన పూడికతీత పనులు పక్కాగా జరగాలని, పనులకు ముందు, అనంతరం ఫొటోలతో రిపోర్ట్ ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మేజర్, మైనర్ డ్రైన్లలో పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించామని, రానున్న వర్షాకాలంలో ఎక్కడైనా రోడ్ల డ్రైన్లలో నీరు వెళ్లకుండా రోడ్ల మీద నిలిస్తే సంబందిత ఇంజినీరింగ్ అధికారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే డ్రైన్లపై ఆక్రమణలు తొలగించిన తర్వాతనే పూడికతీత చేపట్టాలని, ప్రతి డ్రైన్ లో నూరు శాతం పూడికతీసి, స్థానికులతో సంతకాలు చేయించాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు తొలుత మేజర్ డ్రైన్లపై ఆక్రమణలు తొలగించుకోవాలని నోటీసులు ఇచ్చి, 3 రోజుల అనంతరం ఆక్రమణలను సంపూ ర్ణంగా తొలగిం చాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. డ్రైన్ కి ముందు ఏమి ఉండడానికి వీలు లేదని, ఆయా ప్రాంతాల్లో మొక్కలను నాటెందుకు చర్యలు తీసుకోవాలని ఏడిహెచ్ ని ఆదేశించారు. నగరంలోని అన్ని డ్రైన్ల కల్వర్ట్ లవ్ వద్ద మెష్ లు ఏర్పాటు చేయాలని ఏఈలను ఆదేశించారు. రెడ్డిపాలెం రోడ్ విస్తరణ పనులను ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో టెండర్ పొంది అగ్రిమెంట్ చేసుకోని వర్క్స ని రద్దు చేయాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో టెండర్ పొంది, పనులు ప్రారంభించని వాటిని, అగ్రిమెంట్ పొంది ఫీల్డ్ లో కొంత మేర చేపట్టి, నిలుపుదల చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి రద్దు చేయాలన్నారు. అధిక ప్రాధాన్యత కల్గిన పనులను వేగంగా చేపట్టడానికి ఈఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏఈ కార్యాలయాల్లో ఉన్న ఆపరేటర్లు సోమవారం నుండి జిఎంసి ప్రధాన కార్యాలయం కేంద్రంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ని ఆదేశించారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవలను, ఆర్జీల పరిష్కారాన్ని నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళితే సంబందిత సిబ్బందిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# నల్లపాటి చంద్రంకు నివాళులర్పించిన ఎంపీ లావు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నల్లపాటి శివరామ చంద్రశేఖర రావు మృతి పట్ల నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు శనివారం ప్రగాఢ సంతాపం తెలిపారు. చంద్రశేఖర రావు తనకెంతో ఆప్తులని, ఒక మంచి వ్యక్తిని కోల్పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.శనివారం నరసరావుపేట .మండలం, జొన్నలగడ్డలో చంద్రశేఖర రావు పార్థివ దేహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. చంద్రం నాపై చూపించే ఆప్యాయత ఎన్నటికీ మరువలేనిదని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

# అవ్వా ఎలా ఉన్నావ్.. పింఛన్ అందుతుందా ?

- ఆరోగ్యం బాగుంటుందా ?
- మందులు సమయానికి వేసుకుంటున్నావా
- వృద్ధురాలిని ఆరా తీసిన ఎమ్మెల్యే నసీర్
- ఏడాది పాలన గురించి వివరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** “అవ్వ ఎలా ఉన్నావ్ నన్ను గుర్తుపట్టావా? ఈనెల పింఛన్ తీసుకున్నావా ?ఆరోగ్యం బాగుంటుందా ? సమయానికి మందులు వేసుకుంటున్నావా” అని ఓ వృద్ధురాలిని నగరంలోని 15వ వార్డుకు చెందిన ఓ వృద్ధురాలిని ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. “సుపరిపాలన మన ఎమ్మెల్యే -తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నసీర్ నగరంలోని 15 వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వృద్ధురాలని కుశల ప్రశ్నలు అడగ్గా “అయ్యా నజీర్ బాబు బాగున్నావా.. బాబు గారు వచ్చాక మా పింఛన్ రూ.4 వేలు కి పెంచారయ్య దీంతో మందులకి, నాకు ఇబ్బంది లేదు. ఆయన చల్లగా ఉండాల” అంటూ ఆ వృద్ధురాలు మనసారా ఆశీర్వదించింది. అనంతరం ఎమ్మెల్యే నసీర్ వార్డులో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వారికి వివరించారు. ప్రధాన ంగా సూపర్ సిక్స్ పథకాలను చెప్పిన మాట చెప్పిన విధం గా అమలు చేసిన ఘనత సీఎం చంద్ర బాబు నాయు డుకే దక్కుతుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు జోడెద్దు గుర్రాక్లా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ప్రతి వార్డులోనూ సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా వంటి సమస్యల పరిష్కారానికి వందల కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. 24 గంటలు ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని, ఎప్పుడైనా తనను సంప్రదిం చవచ్చని ఆయన హామీ ఇచ్చారు. అనారోగ్యం బారిన పడిన ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ2.5 కోట్లు అందించామని వెల్లడించారు. పీ-4 కార్యక్రమం ద్వారా నిరుపేదల కుటుంబాల జీవితాల్లో వెలుగులు తీసుకురాబో తున్నామని తెలిపారు. నియోజక`వర్గ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందించామని, నాలుగేళ్లలో అభివృద్ధి స్పష్టం మహా యజ్ఞం పూర్తవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూరే శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్, ఈర్ల గురవయ్య, మల్లెంపుడి శ్రీనివాస్, పుట్టగంటి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల శ్రీనివాసరావు, గోగినేని హరికృష్ణ, వాకా వీరారెడ్డి, కొండలు, వజ్జా లక్ష్మి, సురం లక్ష్మి, మస్తాన్ వలి, ఫారుక్, మీరావాలి, బీరం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల గుర్తింపు సర్వే : కమిషన్ పులి శ్రీనివాసులు



గుంటూరు, మేజర్ న్యూస్ : వీధి వ్యాపారుల గుర్తింపు సర్వే నిర్దేశిత ప్రమాణాల మేరకే జరగాలని, కార్యదర్శులు పూర్తి చేసిన సర్వేని క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాల ద్వారా పునః పరిశీలన చేయిస్తామని నోడల్ అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో వీధి వ్యాపారుల సర్వే పై మరియు నగరంలో మిషన్ గ్రీన్ అమలు పై నోడల్ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో వార్డుల వారీగా సచివాలయాల వారీగా వీధి వ్యాపారుల గుర్తింపు సర్వేను వేగవంతం చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. నగరంలో స్ట్రీట్ వెండింగ్ జోన్ల ఏర్పాటు ప్రక్రియ కూడా తుది దశకు వచ్చిందని, కనుక సర్వే కచ్చితంగా ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి సమాచారంతో చేయించాలన్నారు. సచివాలయాల వారీగా కార్యదర్శులు పూర్తి చేసిన సర్వేను నోడల్ అధికారులు కూడా తనిఖీలు చేసుకోవాలని, సదరు సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించుటకు ప్రత్యేక బృందాలను పంపి పునః పరిశీలన చేయిస్తామని, ఎక్కడైనా సర్వే నందు నిర్లక్ష్యం వహించినా, తప్పులు ఉన్నా సంబంధిత కార్యదర్శి మరియు నోడల్ అధికారి పై చర్యలు తీసుకొనుట జరుగుతుందని తెలియచేశారు. అలాగే గుంటూరు నగరంలో మిషన్ గ్రీన్ అమలులో భాగంగా నగరంలో 5 లక్షల మొక్కలను నాటుట లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా గుంటూరు నగరాన్ని హరిత నగరంగా తీర్చిదిద్దుతకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నగరంలో ప్లాంటేషన్ నిర్వహించుటకు వార్డుల వారీగా, సచివాలయాల వారీగా మొక్కలు నాటుటకు స్థలాలను గుర్తించాలన్నారు. ఈ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమంలో నగరంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులను మరియు ప్రజలను కూడా భాగ స్వాములను చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, పి.ఓ రామారావు, నోడల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్అదాలత్‌లో 699 కేసులు పరిష్కారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించడానికి 5 బెంచులను ఏర్పాటు చేశారు. 699 కేసులు పరిష్కరించారు. అందులో 100 సివిల్ కేసులు, 562 క్రిమినల్ కేసులు, 7 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించారు. సుమారు రూ. 5.27 కోట్ల పైకము బాధితులకు ఇప్పించడం జరిగింది. న్యాయమూర్తులు గా 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి. శ్రీనివాసులు, పోక్సో న్యాయ స్థానం న్యాయమూర్తి ఎం. ఇందిరా ప్రియదర్శిని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శ్రీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆక పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేక్ వర్ధన్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్ , లోక్ అదాలత్ మెంబర్లుగా కె వి ల్ ప్రభావతి ఖాదర్ హుస్సేన్, సిహెచ్ శారదా, జి. వెంకయ్య, రావూరి దయాకిరణ్ వ్యవహరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బేతాళ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ అన్నం పిన్నారావు, సెక్రటరీ హరిదాసు గౌరీ శంకర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి ఏడాది పాలనపైన ప్రజలు సంతృప్తి : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని 20, 22 వార్డుల్లో శనివారం సుపరి పాలన – తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వార్డుల్లో ఇళ్లు, వ్యాపార సముదాయాలను ఆయన పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకొన్నారు. వారికి అమలు అవుతున్న పథకాల గురించి తెలుసుకొన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం అని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చినా ఇళ్ల స్థలాలు కనపడడం లేదని తమ స్థలం ఎక్కడ ఉన్నదో తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారని చెప్పారు. ఇళ్ల స్థలాలు కొందరికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు, మరికొందరికి పట్టాలు అందించి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ఇళ్ల పట్టాలు పొందిన పేదలు తమ స్థలం ఎక్కడుందో తెలపాలని తమను కోరినట్లు చెప్పారు. గత ప్రభుత్వం అన్ని రకాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉన్నదన్నారు. విద్యుత్ సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, వసంతం అశోక్, తాతా శ్రీనివాసరావు, పెండెల వెంకట్రావు, పెండెల సుబ్బారావు, మంగమూరి హరి ప్రసాద్, హరి కృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో యథేచ్ఛగా రేషన్ దందా..!

(మొదటి పేజీ తరువాయి)



ఆదేశించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మాటలకైనా స్పందించి అధికారులు అక్రమ రేషన్ బియ్యానికి అడ్డుకట్ట వేయాలని కోరుకుంటున్నారు సామాన్య ప్రజలు. కొసమెరుపు ఏమిటంటే సత్తెనపల్లి లో ఉన్న ఇరవై ఒక్క రేషన్ డిపోలో కొన్ని డిపోల్లో రేషన్ పంపిణీ మొదలు పెట్టకుండానే బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కి కొంతమంది డిపో యజమానులు తరలిస్తున్నారంట విలేకరులకు సమాచారం ఇస్తున్న సామాన్యులు కొంత మంది ఆ సమాచారాన్ని రెవెన్యూ సిబ్బందికి అందించినా పట్టించుకునే నాధుడే లేరని వాపోతున్నారు. విలేకరులు ఫోనుకు సైతం కొంతమంది అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. బియ్యం తరలిస్తుండగా అధికారులకు ఫోన్ చేసిన గంటల తరబడి ఎటువంటి స్పందన రాలేదని మేజర్ న్యూస్ ప్రతినిధితో కొంతమంది సామాన్యులు ఆవేదన వెలిబుచ్చారు. ఏది ఏమైనా సాక్షాత్తు ముఖ్యమంత్రి మాటల్ని పెడచెవిన పెట్టి అధికారుల తరచుగా తనిఖీలు నిర్వహించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ విషయం పై మేజర్ న్యూస్ స్థానిక తాసిల్దార్ చక్రవర్తిని వివరణ కోరగా సివిల్ సప్లై సంబంధించి డీటీ రవికుమార్ పర్యవేక్షిస్తారని, తనిఖీల పూర్తి వివరాలు డిప్యూటీ తాసిల్దార్ తెలియజేస్తారన్నారు. డిటి రవి కుమార్ ను వివరణ కోరగా మాకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని అందితే అది చర్యలు తీసుకుంటామని తెలిపారు. తను బాధ్యతలు తీసుకున్న ఏడు నెలల కాలం మూడుసార్లు తనిఖీలు చేపట్టి కేసులు కూడా నమోదు చేశామని తెలిపారు. ఏది ఏమైనా ఫిర్యాదుల కోసం అధికారులు ఎదురు చూడకుండా తనిఖీలు చేపడుతూ పేదల బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

చర్చల్లో రూ. 1.10 కోట్లకు రాజీ కుదిరింది. మరో కేసులో ఫిజిక్స్ లెక్చరర్ వాహన ప్రమాదంలో చనిపోగా ఆమె భర్త పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు కోర్టులో నష్టపరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో కూడా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్ఏ ఖాదర్, ఇతర అధికారులు జరిపిన చర్చల్లో రూ. 70 లక్షలకు రాజీ కుదిరింది. కోల్డ్ స్టోరేజీలో నిలువ ఉంచిన మిర్చి టిక్కీలను హామీగా రైతులు తీసుకున్న రుణాల ఓవర్‌డ్యూ బాకీ రూ. 2కోట్లు వసూలు కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రైతుల తోపాటు హామీగా ఉన్న శరత్‌చంద్ర కోల్డ్ స్టోరేజ్ పై దాఖలు చేసిన 58 కేసులు కూడా రాజీమార్గంలో పరిష్కారమయ్యాయి. రైతుల తరఫున రూ. 40 లక్షలు బ్యాంకుకు శరత్‌చంద్ర కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం చెల్లించింది. ఈ కేసులలో ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ్‌చక్రవర్తి, ఇతర న్యాయమూర్తుల సమక్షంలో ఇన్సూరెన్స్ కంపెనీ, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం బాధితులకు చెక్కులు అందజేశారు.

# ఘనంగా 103 అంతర్జాతీయ సహకార దినోత్సవం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఐక్య రాజ్య సమితి, అంతర్జాతీయ కోపరేటివ్ అసోసియేషన్ వారు నిర్దేశించిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవం పల్నాడు జిల్లా జిల్లా సహకార కార్యాలయంలో జూలై 5న జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు సహకార పతాకావిష్కరణ కావించారు సహకారంతోనే సత్వర సామాజిక దేశాభివృద్ధి అనే థీమ్ తో సహకార సంఘంలు పనిచేస్తున్నాయని రాబోయే రోజుల్లో సిబ్బంది మరింత నైపుణ్యాలను నేర్చుకొని కంప్యూటర్ ద్వారా సహకార సంఘాలని పారదర్శకంగా నడపాలని కోరారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కే తిరుపతయ్య సిబ్బంది చేత సహకార ప్రతిజ్ఞ చేయించి సహకార సూత్రాలు యొక్క ఆవశ్యకతను వివరించారు ప్రస్తుతం 14 జిల్లాల్లో సహకార సంఘం ప్రగతిని నాలుగు పెట్రోల్ బంకులు, ఒక కోల్డ్ స్టోరేజీ ఉన్నాయని ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి అన్ని సహకార సంఘాల కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్దేశించినట్లు మోడల్ ఆడిటింగ్ మెంబర్షిప్ డ్రైవ్, సెమినార్స్, సహకార పతాకావిష్కరణ, సహకార ప్రతిజ్ఞలు,కంప్యూటర్ సర్వీస్ కార్యక్రమాలు, జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ కార్తీక్, సీనియర్ ఇనస్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రేవేంద్రపాడు గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు

దుగ్గిరాల , మేజర్ న్యూస్ .తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ వా సిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు .గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి ,సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో. కోట్లాది రూపాయలు నిధులతో అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అందజేస్తుందని వివరించారు.

## రత్నపాల్,సుజాత పాల్ ని ఘనంగా సన్మానించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : సాతులూరి రత్నపాల్ 65 వ జన్మదిన సందర్భంగా అల్లూరి వారి పాలెం గ్రామంలోని వారి స్వగృహం నందు ని ఘనంగా సన్మానించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు కరీముల్లా ,పాలపర్తి వెంకటేశ్వర్లు,కందులఎజ్రా ,గంటేనపాటిగా బ్రియేల్ ,కుక్కల పౌల్,జిల్లా యూత్ అధ్యక్షులు ఆకాష్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ ..జులై 9న జరిగేఅఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో పలుచోట్ల ప్రచారం నిర్వహించారు .స్టేట్ బ్యాంక్ ,ఆంధ్ర బ్యాంక్ ,చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ,జిల్లా సహకార బ్యాంక్ ,బాలికల పాఠశాల ,బాలుర పాఠశాలలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ లేబర్ కోడ్. ను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ,పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్మార్ట్ మీటర్లును నిలిపివేయాలని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలనే. డిమాండ్ల తో 9న జరిగే అఖిలభారత.సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

### పేదలపై బారాలు మోపే విద్యుత్ చార్జీల పెంపు

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలి

### - వామపక్షాలు, ప్రజా సంఘాల నిరసన



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసమే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పెరిగిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ విద్యుత్ మీటర్లకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎన్ ఆర్టీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బలవంతంగా స్మార్ట్ మీటర్ల భారాన్ని ప్రజలపై మోపి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టుపై దేశవ్యాప్తంగా ప్రజల్లో కలకలం చెలరేగిందని స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల బిగింపు పై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సామాన్య ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపటమే పనిగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ రంగాన్ని ఇప్పటి కూటమి ప్రభుత్వం, గత వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపితో కలిసి అదానీ లాభాలే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. నేడు అదే విధానాలు అమలు చేస్తూ స్మార్ట్ మీటర్లు ఇంటింటికి అమర్చి ప్రజలను దోపిడీ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.ప్రజలంతా దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు చౌటు పల్లి నాగేశ్వరరావు, ప్రతాపరెడ్డి, మల్లిఖార్జున్, మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### షిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ తో

# జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయాలి

### - సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు





నరసరావుపేట మేజర్ న్యూస్ :ఈరోజు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల అమలు, అదానీ ఒప్పందాలపై సిపిఐతీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద నిరసన తెలియని తెలియజేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరిట ఇప్పటికే రూ.15,485 కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పారు గృహ వినియోగదారులకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంతేకాదు, గత ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను కూడా రద్దుచేయకపోవడం ప్రజలపైమరింతభారం మోపుతుం దన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఈ విద్యుత్ చార్జీల పెంపును, స్మార్ట్ మీటర్ల అమలను తీవ్రంగా వ్యతిరేకించారని, అవసర మైతే వాటిని పగలగొట్టాలని కూడా అన్నారు అని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం సీఎం అయిన చంద్రబాబు నాయుడు ఏడాదిలోనే నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలుపెంచారని ఆగ్రహంవ్యక్తం చేశారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానా లను వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ పెనుభారాలపై అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నిరసనల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మై భారత్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేర యువ భారత్ గుంటూరు (మై భారత్) వారి సౌజన్యంతో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు శనివారం సత్తనపల్లి పట్టణంలోని టీచర్ మస్తాన్ ఐటిఐ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యులు భారతీయ జన సంఘ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించినటువంటి దేశ భక్తుడు భారతదేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు ముఖర్జీ అని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసి న ప్రముఖ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదిగా ఉంటూ హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడుగా పని చేసి జనసంఘ ను స్థాపించి దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన మహోన్నతమైనటువంటి వ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ దేశ విభజనను వ్యతిరేకించి న వారిలో ముఖ్యమైన వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ నేతృత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసి దేశభక్తిని చాటి స్పష్టమైన స్వరం వినిపించిన వారిలో ముఖ్యులన్నారు. కార్యక్రమానికి ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ సంతోషమ్మ మాట్లాడుతూ పచ్చదనంతోనే మానవ మనుగడ ముడిపడి ఉన్నదని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదినోత్సవం సందర్భంగా రెండవ వార్డ్ లో అంగనవాడి సెంటర్ నందు మొక్కలు నాటడం చాలా శుభ పరిణామన్నారు.

# ఇది ప్రైవేటు దోపిడీ...!



## - నిబంధనలు కాగితాలకే..
## - చిలకలూరిపేటలో విరజిల్లు విద్యావ్యాపారం

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**

చిలకలూరిపేట పట్టణంలో విద్యా వ్యాపారం విరజల్లుతోంది. చిలకలూరిపేట పట్టణం కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాకు కూడా శివారు ప్రాంతం కావడంతో చుట్టు పక్కల నుంచి వేలాది మంది విద్య కోసం ఇక్కడి విద్యాసంస్థలపై ఆధారపడతారు. తల్లిదండ్రుల డిమాండ్ ను బట్టి పట్టణంలో తామర తంపరలా ప్రైవేటు పాఠశాలలు ఏటి ఏడాది పుట్టుకొస్తునే ఉన్నాయి. ఒకరు ఏసీ క్యాంపస్ అంటే, మరోకరు ఐఐటీ కోచింగ్ అంటూ తోకలు తగిలించుకుంటూ కొత్త దోపిడికి తెరతీస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేటు విద్యాసంస్థలపై ఉన్న మోజును వీరు క్యాష్ చేసకోవడం అనవాయితీ. నర్సరీ నుంచే వేలకు ఫీజులు కట్టించుకుంటూ, బస్సు ఫీజు , పుస్తకాల ఫీజు, యూనీఫాం ఫీజులంటూ అదనపు దోపిడికి పాల్పడుతున్నారు.

**ప్రైవేటు' పుస్తకాల దందా!**

ప్రైవేటు పాఠశాలల్లో ఏటా పెరుగుతున్న ఫీజులకు పుస్తకాల భారం కూడా తోడు కావటంతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుగుతోంది. ప్రభుత్వ అధికారిక పుస్తకాలకు అదనంగా వర్క్‌షీట్ల పేరుతో లెక్కాపత్రం లేకుండా తామిచ్చే పుస్తకాలే కొనాలని స్కూళ్ల యాజమాన్యాలు హుకుం జారీచేస్తుండటంతో తల్లిదండ్రులు మౌనంగా ఆ భారాన్ని భరిస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వం నిర్దేశించిన పుస్తకాలు, వాటికి తగిన నోట్ పుస్తకాల కొనుగోలు విషయం తల్లిదండ్రులకు పెద్దగా భారం కాదు. ఒక్కో విద్యార్థికి గరిష్టంగా రూ.1,000 లోపు ఖర్చుతో పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయవచ్చు. కానీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎంపిక చేస్తున్న పుస్తకాలు కొనుగోలు చేయాలంటే ఒక విద్యార్థికి ఏడాదిపాటు చెల్లించే ట్యూషన్ ఫీజులో కనీసం మూడో వంతు భరించాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన ధరకు వాటిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలతోపాటు అదనంగా మరికొన్ని పుస్తకాలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యలు విక్రయిస్తున్నాయి. వీటిని పుస్తకాల పబ్లిషర్లతో కలిసి రూపొందిస్తున్నాయి. ఈ పుస్తకాలకు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి.. ఎంఆర్‌పీ గరిష్ట చిల్లర ధరపైఒక్క పైసా తగ్గించకుండా బలవంతంగా విద్యార్థులకు అంటగడుతున్నారు.

**వసతుల పేరిట దోపిడీ**

అర్హత లేనివారు విద్యా సంస్థలను నడుపుతూ..నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితిలో ఫీజులను చెల్లిస్తున్నారు. పెద్ద పెద్ద నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకు పాల్పడుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల ఫీజులే రూ.50వేల వరకు ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి!**

విద్యాహక్కు చట్టం సెక్షన్-6 ప్రకారం నిబంధనల మేరకే అడ్మిషన్లు ఇవ్వాలి. సెక్షన్-11 ప్రకారం, ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. అలాగే విద్యార్థుల ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1, 2 ప్రకారం స్కూల్ బోధనా, బోధనేతర సిబ్బంది విద్యార్హతలు, వారి వివరాలు, వేతనాల లెక్కలతో సహా నోటీస్ బోర్డ్‌లో పెట్టాలి. బోధనా సిబ్బందికి డీఎడ్, బీఎడ్ అర్హత ఉండాలి. సెక్షన్ -12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు స్కూలు యాజమాన్యం తన మొత్తం అడ్మిషన్లలో 25 శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్ బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు వంటి స్టేషనరీ వ్యాపారం, కేంపస్‌లో క్యాంటిన్ నిర్వహించటం నిషేధం. ఏటికాయేడు వసూలు చేసిన ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి.

మున్సిపాలిటీలోని స్కూళ్లలో 1000 చదరపు మీటర్ల ఆటస్థలం, గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వ అనుమతి తోనే ప్రారంభించాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. మరుగుదొడ్లు, వాటిలో టవలు, సబ్బు వంటివి ఉంచాలి. ప్లే స్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. అడ్మిషన్లు పూర్తైన నెలలోపు తల్లిదండ్రుల కమిటీని నియమించాలి. ఇందులో 50% తల్లులు, 25% ఉపాధ్యాయులు, 25% తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతి నెల పేరెంట్స్ కమిటీ మీటింగ్ పెట్టి మినిట్స్ బుక్‌లో వివరాలు రాయాలి. ప్రతి పాఠశాల కంప్లెయింట్ బాక్స్ పెట్టాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి ఇవ్వకూడదు. ఈ ప్రభుత్వ నిబంధనల గురించి నూటికి 90 శాతం మంది తల్లిదండ్రులకు గానీ, స్కూళ్లలో పనిచేసే టీచర్లకూ అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు.

నిబంధనలు ఇలా ఉంటే అత్యధిక ప్రైవేటు విద్యాసంస్థలు ఏవీ పాటించిన దాఖలాలు కానరావు. ఇక వీటిని అమలు చేయించాల్సిన అధికారులు ఉత్సవ విగ్రహాల్లా మిగులుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు అమలు చేసి, పక్కాగా నిబంధనలు అమలు జరిగేలా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కడపలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



ఈనెల 12, 13 వ తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్యూష సుబ్బారావు పిలుపునిచ్చారు. శనివారం ఎన్ఎస్పి కెనాల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు న్యాయవాది యం. ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజానికి జన విజ్ఞాన వేదిక ఆవశ్యకత ఎంతో ఉందని ఆయన అన్నారు. మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి, ప్రజలకు సైన్స్ ఫలాలు గురించి తెలియజేయడంతో పాటు ఉత్తమ పౌర సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు నేటి సమాజానికి చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రైతు సంఘం కార్యదర్శి బత్తుల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలమారెడ్డి, సీనియర్ న్యాయవాది బత్తెన శ్రీనివాస్ బాబు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి.రావు, ఎస్.ఎం సుభాని, సేతు రామేశ్వర్ రెడ్డి, కె ప్రేమ కుమార్ ఎం అప్పారావు, కంబాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





### పుట్టినరోజు విద్యార్థినులు
## మొక్కలు బహుకరణ

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ . పర్యావరణాన్ని కాపాడేందుకు ,వాతావరణ కాలుష్యం బెడద లేకుండా మొక్కలను పెంచే దిశగా విద్యార్థు నులు పుట్టినరోజు సందర్భంగా దుగ్గిరాల గ్రామంలోని బాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఎస్ శోభా దేవి కి వివిధ రకాల పూల మొక్కలను బహుకరించారు. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థు నులు తమ పుట్టినరోజుల్ని వేడుకగా జరుపుకోకుండా పాఠశాల లో పర్యావరణాన్ని కాపాడే దిశగా వివిధ రకా లై న. కనకాంబరం, కాగడా మల్లె ,మామిడి, నేరేడు, పనస జామ గులాబి తదితర మొక్కలను పాఠశాల హెచ్ఎం కు బహుకరించడం అభినందించదగ్గ విషయం.

## మొహర్రం వేడుకను ప్రశాంతంగా జరుపుకోండి
### - శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు
### - జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



పల్నాడుజిల్లా క్రైమ్ న్యూస్ : మొహర్రం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపియస్ జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్సాహభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు.అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చిన్న శరగత్, పెద్ద శరగత్ మరియు ఖత్తల్ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. మొహర్రం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా జిల్లాలో మొహర్రం వేడుకలను పురస్కరించుకొని అన్ని చోట్ల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## సినీ హీరో నాగార్జున చేతుల మీదుగా
# జిఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డికి
## కేంద్రప్రభుత్వ ప్రశంసాపత్రం

గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్: ఇటీవల హైదరాబాద్ లో జరిగిన 8 వ జి.ఎస్.టి దినోత్సవ వేడుకలలో.300 వందలమంది నుంచి అవయవదాన అంగీకార పత్రాలు సేకరించిన కస్టమ్స్, జిఎస్టీ అప్పీల్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి సినీ హీరో అక్కినేని నాగార్జున ప్రశంసాపత్రం అందచేసారు. సెంట్రల్ జీఎస్టీ చీఫ్ కమిషనర్ వి.సంగీత మార్గదర్శకత్వం లో కమిషనర్ నరసింహారెడ్డి ఇటీవల అవయవదానంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 300 మంది తమ మరణాంతరం వివిధ అవయవాలను దానం చేస్తామని హామీ పత్రాలు అందచేసారు. ఇంత పెద్ద ఎత్తున అంగీకార పత్రాలు సేకరించడంతో కేంద్ర ప్రభుత్వం కమిషనర్ నరసింహారెడ్డి కి ఉత్తమ సేవా పురస్కారం ప్రకటించింది. దీనిని హీరో నాగార్జున, కమిషనర్ కి అందచేసి మాట్లాడుతూ నరసింహారెడ్డి సేవలు సాటిలేనివన్నారు. అవయవ లోపాలతో ఉన్న వారికి అవయవాలు అందచేయటం గొప్ప ప్రశంసకరమన్నారు. కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ..సమిష్టి సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ తమ మరణాంతరం అవయవాలు దానం చేసి, మరొకరి జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. భవిష్యత్ లో కూడా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు నరసింహారెడ్డి కి అభినందనలు అందచేసారు.

# సత్తెనపల్లి నుండి
# అరుణాచలం కు ప్రత్యేక బస్సు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: సత్తెనపల్లి డిపో నుండి అరుణాచలం కు ఈనెల 8వ తేది రాత్రి 9గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ (2+2 పుష్ బ్యాక్ ) బస్సు బయలు దేరుతుందని డిపో మేనేజర్ జి ఎస్ వి విజయ్ కుమార్ తెలిపారు. 9న శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూసుకొని, అదే రోజు రాత్రికి అరుణాచలం చేరి, దర్శనం అనంతరం తిరిగి ది. 10న కంచి కి చేరి, కంచి దర్శనం అనంతరం రాత్రికి బస్సు బయలు దేరి 11వ తేదీ ఉదయం సత్తెనపల్లి కి చేరుతుందన్నారు. టిక్కెట్ ధర రాను – పోను ఒక్కొక్కరికి రూ.2500/– మాత్రమే నని, కావున భక్తులు, యాత్రికులు ఈ సదవకాశమును వినియోగించుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9959225429, 7382897583, 7382896966, 7382897116 నంబర్ లను సంప్రదించాలని సూచించారు.

## నిషేధిత జాబితాలో ఉన్న
# డాటెడ్ ల్యాండ్స్ సమస్యలను పరిష్కరించండి
## • జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు




నరసరావుపేట మేజర్ న్యూస్ :పల్నాడు జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న 22 ఏ లిస్టులో పడిన భూములను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు స్పష్టం చేశారు పల్నాడు కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉదయం కలెక్టర్ పి. అరుణ్ బాబు,జాయిం ట్ కలెక్టర్ సూరజ్ ధనుంజ య్ గనోరే,డి.ఆర్.ఓ మురళి లు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు ఆర్డీవోలు నరసరావుపేట మధు లత,సత్తెనపల్లి రమణారెడ్డి, గురజాల మురళీకృష్ణ లు వారి పరిధిలో ఉన్న తహశీల్దార్లు హాజర య్యారు వారి పరిధిలోని 22 ఏ లిస్ట్ లో పడిన భూములు, గత కొన్నేళ్లుగా రైతులు సమస్యలు పరిష్కారం కానీ భూములు అన్నింటిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు,జాయింట్ కలెక్టర్ లు ఆ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించి,ఆయా పరిధిలో పనిచేస్తున్నఆర్డీవోలు,తహశీల్దార్లు హాజరవ్వగా, వారిని రెవెన్యూ భూములకు సంబంధించి వారి దగ్గర ఉన్న, లబ్ధిదారుల వద్ద నుంచి సేకరించిన భూములను పరిశీలించారు మూడు రెవెన్యూ డివిజన్ల కు సంబంధించి 22 ఏ లిస్టులోని భూములు ఎవరెవరికి చెందినది, వారికి ఎలా సంక్రమించింది జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే అడిగి తెలుసు కున్నారు ఆయా భూములను సరైన ఆధారాలు చూపినచో, అలాంటి వాటిని వెంటనే తీసుకొని,ఆయా భూములను వారి వారి రైతులకు, అర్హత కలిగిన వారికి 22 ఏ నుండి తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆఫీస్ రెవెన్యూ సూపరిండెంట్ నాగిరెడ్డి,అమరావతి తహశీల్దా ర్ దానియేలు,వెల్దుర్తి తహశీల్దా ర్ జి. శ్రీనివాస్,మాచర్ల తహశీ ల్దార్ కిరణ్, మాచవరం తహశీ ల్దార్ నాగ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు....

## ఐదేళ్లు విచ్చలవిడి దోపిడీ, స్వైర విహారం తప్ప
# గతపాలకులు చేసిందేమీ లేదు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మేజర్ న్యూస్: ఐదేళ్లలో ప్రజలకు కనీసం తాగు..సాగునీరు ఇవ్వని వారికి ఓట్లేసి ఎంత బాధపడ్డారో, ఎన్ని కష్టాలు అనుభవించారో ప్రజలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన వారు.. గత ప్రభుత్వంలో ఏం లబ్ధిపొందారో వారే ఆలోచించుకోవాలన్నారు. గతపాలకులు ఏ గ్రామంలో ఏమున్నాయి... అక్కడ ఏం దోచుకోవచ్చని ఆలోచించారు తప్ప... ప్రజలకు మంచి చేయాలి.. పల్లెల్ని బాగుచేయాలనే ఆలోచన లేకుండా విచ్చలవిడిగా దోపిడీయే లక్ష్యంగా స్వైరవిహారం చేశారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మేజర్ పంచాయతీలైన గొట్టిపాడు – దండమూడి పరిధిలోని మిట్టపాలెం, ఈపూరివారి పాలెం, నాగభైరవవారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి సుజలస్రవంతి తాగునీటి ప్లాంట్ సహా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, తనకు అనుభవం లేనందున చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రాన్ని బాగుచేస్తుందని గట్టిగా నమ్ముతున్నానన్న ఆయన వ్యాఖ్యలు నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి చెప్పారు. పవన్ కల్యాణ్ లా ప్రజలు నిస్వార్థంగా ఆలోచించి, చంద్రబాబు నాయకత్వానికి అండగా నిలిస్తే రాష్ట్రానికి, భావితరాలకు మంచి భవిష్యత్ ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు. దండమూడి గ్రామస్తులు చెప్పిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం, వాగుల్లో



పూడికతీతతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి మొత్తం రూ.75లక్షలు వెచ్చించబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే దండమూడి ఈపూరివారిపాలెం మధ్య రోడ్డు నిర్మిస్తామన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదల్ని ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పీ–4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరగాలి... పిల్లల భవిష్యత్ బాగుండాలని నమ్మేవారు ఎప్పటికీ చంద్రబాబు నాయకత్వాన్ని, టీడీపీ గెలుపునే కోరుకోవాలని, అప్పుడే అందరికీ మేలు జరుగుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తల్లికి వందనం పథకం అందని వారు ఇప్పటికీ సచివాలయాల్లో తమ దరఖాస్తులు అందించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.





# ఘనంగా జగన్నాథుని రథయాత్ర

గుంటూరు, మేజర్ న్యూస్ : హరే కృష్ణ గోకుల క్షేత్రం ఆధ్వర్యంలో శనివారం గుంటూరు నగరంలోనే అతిపెద్ద శ్రీ జగన్నాథ రథ యాత్ర ఉత్సవం మాజేటి రామ కళ్యాణమండపం నుండి నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం నుండి అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం వేడుకలలో భాగంగా అదే ప్రాంగణంలో శ్రీ జగన్నాథుని రథయాత్ర ప్రారంభించారు. ఈ ఉత్సాహభరితమైన రథయాత్ర ఒక గొప్ప ఊరేగింపు, ఇందులో భక్తులు స్వామి వారి పవిత్రమైన రథాన్ని లాగుతూ, శ్రీ శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులను పొందారు. ఇది నిజంగా అద్భుతమైన కార్యక్రమం. ఇది అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని మరియు సామాజిక భావాన్ని పెంపొందిస్తుంది. రథయాత్ర అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేసినారు. రథ యాత్ర ను పురస్కరించుకుని రాబోయే కృష్ణ జన్మాష్టమి వరకు హరే కృష్ణ గోకుల క్షేత్రం వారు సహస్ర కోటి హరి నామ జప యజ్ఞ కార్యక్రమంను చేపట్టబోవుచున్నారని హరే కృష్ణ మూవ్మెంట్ అధ్యక్షులు వంశీధర్ దాస ప్రకటించారు. గుంటూరు– 2 శాసన సభ్యులు గల్లా మాధవి, గోకరాజు గంగరాజు, మరియు క్రేన్ కాంతారావు పాల్గొన్నారు.



## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ సులువైన మార్గం

గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:లోక్ అదాలత్ లో పోలీస్ శాఖ తరపున ప్రవేశ పెట్టే కేసుల పరిష్కారానికి సహకారం అందించాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా గుంటూరు జిల్లా కోర్టును ఎస్పీ సందర్శించినారు. గుంటూరు జిల్లా 5వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కోలారు.లత ను మర్యాదపూర్వకంగా కలిసినారు. అదే విధంగా లోక అదాలత్ ద్వారా వీలైనన్ని కేసులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయా పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులకు మరియు కోర్టు కానిస్టేబుళ్లకు ఎస్పీ దిశా నిర్దేశం చేయడం జరిగినది.

## జిల్లా పరిషత్తులో ఎంపీడీవోలకు శిక్షణ కార్యక్రమం




గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: పంచాయతీ వనరుల కేంద్రం గుంటూరు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పంచాయతీల అభివృద్ధి, పురోగతి 2.0 వెర్షన్ పై శిక్షణ కార్యక్రమంనిర్వహించారు.జడ్పీసీఈవో జ్యోతిబసు,పంచాయతీ అధికారి బివివిఎస్ సాయి కుమార్‌లు జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన డిపిఎం.రవీంద్రబాబు, ఫిరంగిపురం డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సంస్థాగత ఎన్నికలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జివి , శ్రీధర్



వినుకొండ మేజర్ న్యూస్:వినుకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ కార్యక్రమాలను రూపొందించాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మానుకొండ శివప్రసాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గతంలో వైద్యారోగ్యమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతిమంత్రి

# ఆసుపత్రికి రూపాయి కేటాయించలేదు : ప్రత్తిపాటి

– రూ.10 కోట్లతో ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పరికరాల కొనుగోలు : ఎంపీ లావు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి వైద్యారోగ్యశాఖమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతి మంత్రి స్థానిక 100 పడకల ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2014–19లో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ. 15కోట్లు తప్ప, గతపాలకులు రూపాయి కేటాయించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి..ఎంపీ లావు కృష్ణదేవరాయలతో కలిసి శనివారం స్థానిక 100 పడకలఆసుపత్రిలో రూ. 10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, సమస్యలపై ఆరాతీశారు. రోగులను అడిగి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే..ఎంపీలు అనంతరం విలేకరులతో మాట్లాడారు చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పక్కన ఉండే పర్చూరు అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన ఆసుపత్రిని గతపాలకులు పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014–19లో టీడీపీ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి రూ. 15కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ అవినీతి మంత్రి,సొంతశాఖ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతటి అసమర్థులు కనుకనే ప్రజలు వారిని తిరస్కరించి, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రత్తిపాటి చెప్పారు. వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ప్రభుత్వం రూ. 10కోట్లు మంజూరుచేసిందని, ఆ నిధులతో నేడు ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పనుల్ని త్వరితగతిన పూర్తిచేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు కీలకమైన ఆసుపత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు పెంచి, మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వంతో చర్చిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.



**రూ. 10 కోట్లతో రోగులకు అవసరమైన పరికరాలు.. మౌలిక వసతులు కల్పించనున్నాం : ఎంపీ లావు**

ఆసుపత్రిలోని పలు ప్రధాన విభాగాలకు అవసరమైన పలు పరికరాలు సమకూర్చడంతో పాటు, ఇతర మౌలికవసతుల కల్పనకు రూ. 10కోట్లు వెచ్చించనున్నట్టు ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఆసుపత్రి పాత భవనంలో చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని, అవికూడా త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అడిగిన వెంటనే ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ నిధులు కేటాయించారని ఎంపీ స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కందుల రమణ, ముప్పాళ హనుమంతరావు,ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, మారెళ్ల ఇందిరా, ఆసుపత్రి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

వినుకొండ మేజర్ న్యూస్ :పేదరిక నిర్మూలనే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ని అగ్రస్థానంలో నిలపడమే సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ లక్ష్యమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, వ్యవసాయం, అభివృద్ధి, రవాణా సదుపాయాల మెరుగుదల, తక్కువ ఖర్చుతో ఇంధనం ఉత్పత్తి, నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, టెక్నాలజీ విస్తృత వినియోగం 10 సూత్రాలతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే చంద్రబాబు నాయుడు ధ్యాయమని వివరించారు. ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం వలన పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో తలసరి ఆదాయం పెంచే లక్ష్యంగా, సంపద సృష్టించే మార్గాలు అందరికీ చూపాలని



ఆయన కోరారు. ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలం, ఇల్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు 2029 నాటికి సంపూర్ణంగా కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్తు ఆదా చేసుకునేందుకు సోలార్ ఎలక్ట్రిసిటీ ఏర్పాటు వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. పేదరిక నిర్మూలనలో రాష్ట్రంలోనే వినుకొండ నియోజకవర్గం ముందుండేందుకు అధికారులందరూ కృషి చేయాలని కోరారు.



# విత్తనాల తయారీ యూనిట్లపై దాడులు

గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 40 మంది వ్యవసాయ అధికారులను 13 టాస్క్ ఫోర్స్ బృందాలుగా ఏర్పాటు చేసి ఏకకాలంలో గుంటూరు పట్టణము మరియు గుంటూరు రూరల్ మండలంలో ఉన్నటువంటి అన్ని విత్తన(మాన్యుఫాక్చరింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు, రిటైల్ మరియు హోల్ సేల్) దుకాణాలపై శనివారం మెరుపుదాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో భాగంగా విత్తన దుకాణము లో విత్తన చట్టం 1966 మరియు విత్తన కంట్రోల్ ఆర్డర్ 1983 కి విరుద్ధంగా విక్రయిస్తున్నట్లు గమనించడం జరిగింది. చట్టానికి విరుద్ధంగా అమ్మకాలు నిర్వహిస్తున్న వివిధ రకాల విత్తనాల అమ్మకాలు జిల్లా వ్యవసాయ అధికారి వారి ఆదేశాలతో అమ్మకాలు నిలుపుదలచేయడం జరిగింది.

1)నిలుపుదల చేసిన మిర్చి విత్తనాలు కేజీలలో:704.84 %ఖన్రం

2) నిలుపుదల చేసిన మిర్చి విత్తనాలు విలువ రూ. 4.72

3)నిలుపుదల చేసిన ఇతర విత్తనాలు కేజీలలో: 293.85

4) నిలుపుదల చేసిన ఇతర విత్తనాలు విలువ లక్షలలో: రూ. 5.647 లక్షలు.అలాగే విత్తన దుకాణాదారులందరికీ విత్తన చట్టానికి లోబడి అమ్మకాలు చేయాలని లేనిచో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

**అలాగే రైతు సోదరులందరికీ ముఖ్య సూచనలు చేయడమైనది:**

1) లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి. 2) రసీదు తీసుకోవాలి, రసీదు మీద ప్యాకెట్, ల్యాబ్ నంబర్ ఉన్నదీ, లేనిదీ చూసుకోవాలి అని చెప్పడం జరిగింది. 3) పొలంలో విత్తనాలు వేసిన నాటి నుంచి పంట ఇంటికి వచ్చే వరకు విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర ఉంచుకోవాలి. రైతుకు ఏదైనా నష్టం జరిగితే అవి ఉపయోగపడతాయి అని, లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయరాదు. తెలియజేయడం జరిగింది.

## బాలకృష్ణకి ఘన స్వాగతం పలికిన టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అమెరికాలో ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపాలో జరుగుతున్న నాట్స్ సంబరాలు తెలుగు సొసైటీ మహాసభలు జులై 4, 5, 6 తేదీలలో అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. నాట్స్ సంబరాలకు అమెరికా కి వచ్చిన పద్మభూషణ్, నటసింహ నందమూరి బాలకృష్ణకు అమెరికా దేశంలోని టాంపా విమానాశ్రయంలో ఘనస్వాగతం స్వాగతం పలికిన వారిలో బాలకృష్ణ నాట్స్ మాజీ అధ్యకుడు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఉన్నారు ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ ప్రదర్శనలు , లలిత కళా ప్రదర్శనలతో, నోరురించే అచ్చ తెలుగు వంటకాలతో, ఆటపాటలతో కార్యక్రమాలు జరుపుతున్నారని చెప్పారు. ఈ సభలకు ఎందరో ప్రముఖులు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు రాకతో తెలుగు సభలు అంబరాన్ని అంటుతున్నాయి. అమెరికాలో తెలుగువాడి ఖ్యాతి ఈ సభలతో ప్రపంచానికి తెలుస్తుందని మన్నవ మోహనకృష్ణ అన్నారు.

## చేకూరిపాలెంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం శేకూరుపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి గ్రామంలో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.లి ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు , మాజీ షేక్ ఖాదర్ భాషా ,తెలుగుదేశం -జనసేన - బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జ్, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# ప్రైవేట్ స్కూళ్లల్లో స్టడీ మెటీరియల్ దోపిడీ

- పబ్లిక్ పరీక్షల్లో ఎవరికైనా ఒకే ప్రశ్నాపత్రం
- ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే రకమైన సిలబస్
- ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒక్కో స్కూల్లో ఒక్కో స్టడీ మెటీరియల్
- రూ. 200 లోపు ఖరీదైన బుక్ కు రూ. వెయ్యి వసూళ్లు
- ఐదవ తరగతి లోపు విద్యార్థుల నుంచి రూ. 10 వేలు వసూళ్లు
- పల్నాడు జిల్లాలో పుస్తకాల రూపేనా దాదాపు రూ.100 కోట్ల వసూళ్లు
- ప్రభుత్వ చర్యలు లేవు



**ప్రైవేట్ విద్యాసంస్థలు "స్టడీ మెటీరియల్" పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉంది. పల్నాడు జిల్లాలో కూడా తీవ్రంగా ఉంది, ఇక్కడ తల్లిదండ్రులు అధిక ధరలతో కొనుగోలు చేయవలసిన స్టడీ మెటీరియల్‌తో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత లేదా తక్కువ ధరలో పాఠ్యపుస్తకాలను అందిస్తున్నప్పటికీ, ప్రైవేట్ స్కూళ్లు సొంత స్టడీ మెటీరియల్‌ను తప్పనిసరిగా కొనమని ఒత్తిడి చేస్తున్నాయి. ఈ దోపిడీని నియంత్రించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందో అర్థం కావడం లేదు..**

**- పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ, చిలకలూరిపేట, మాచర్ల వంటి పట్టణాల్లోని ప్రైవేట్ స్కూళ్లు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పేరుతో అధిక ధరలతో పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు అమ్ముతున్నాయి. ఉదాహరణకు నరసరావుపేటలోని ఒక ప్రముఖ సీబీఎస్ఈ స్కూల్‌లో 5వ తరగతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ ఖర్చు రూ. 8,000 నుంచి రూ. 10,000 వరకు ఉంటుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో రూ. 200 విలువైన ఎన్సీఈఆర్టీ పుస్తకాలను రూ. 1,000 వరకు అమ్ముతున్నారు. ఈ ధరలు జిల్లాలోని మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం వేస్తున్నాయి. పల్నాడు జిల్లాలో సుమారు 1.5 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో ఉన్నట్లు అంచనా ఉంది. ఒక్కో విద్యార్థికి సగటున రూ. 8,000 స్టడీ మెటీరియల్ కోసం వసూలు చేస్తే జిల్లా లో రూ. 120 కోట్లు ఖర్చు అయింది. ఇందులో దాదాపు రూ. 100 కోట్లు విద్యాసంస్థల యజమానుల జేబుల్లోకి వెళ్ళింది.

**ధరల అసమానతలు**

ప్రైవేట్ స్కూళ్లలో స్టడీ మెటీరియల్ ధరలు మార్కెట్ ధర కంటే 4-5 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు ఒక సిలబస్ పుస్తకం మార్కెట్‌లో రూ. 150 నుంచి 200 ఉంటే, ప్రవేటు స్కూళ్లు రూ. 800 నుంచి 1,000 వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా ఎన్సీఈఆర్టీ లేదా రాష్ట్ర పుస్తకాలను సరఫరా చేస్తున్నాయి. ప్రైవేట్ స్కూళ్లకు కూడా ఈ పుస్తకాలను తక్కువ ధరలకు అందిస్తున్నాయి. పబ్లిక్ పరీక్షల కోసం రాష్ట్ర విద్యాశాఖ తయారు చేసిన ప్రశ్నాపత్రాలను అన్ని స్కూళ్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. అయినప్పటికీ, ప్రైవేట్ స్కూళ్లు సొంత స్టడీ మెటీరియల్‌ను తయారు చేసి, విద్యార్థులపై రుద్దడం ద్వారా అధిక లాభాలు ఆర్జిస్తున్నాయి. పల్నాడు జిల్లాలోని స్కూళ్లు కూడా ఈ ధోరణిని అనుసరిస్తున్నాయి, ఇది తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారింది.

**ప్రభుత్వ నిర్లక్ష్యం**

ఎన్సీఈఆర్టీ పుస్తకాలను తప్పనిసరి చేయాలనే స్పష్టమైన నిబంధన లేకపోవడం ప్రధాన కారణంగా ఉంది. ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఇలాంటి నిబంధనలను అమలు చేస్తున్నాయి, కానీ ఆంధ్రప్రదేశ్ లో ఇటువంటి చర్యలు లేవు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు రాజకీయ, ఆర్థిక ప్రభావం కలిగి ఉండటం వల్ల చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. స్టడీ మెటీరియల్ ధరలు నాణ్యతను పర్యవేక్షించే సమర్థవంతమైన వ్యవస్థ లేకపోవడం కారణంగా ఉంది. పల్నాడు జిల్లాలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది, ఎందుకంటే జిల్లా విద్యాశాఖ అధికారులు ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చాలా మంది తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే చౌకైన లేదా ఉచిత పుస్తకాల గురించి తెలియకపోవడం, ఫలితంగా స్కూళ్ల ఒత్తిడికి లొంగిపోతున్నారు.

**ఎన్సీఈఆర్టీ నిబంధన ఎందుకు లేదు?**

పబ్లిక్ పరీక్షలకు ఒకే రకమైన ప్రశ్నాపత్రాలు ఎన్సీఈఆర్టీ లేదా రాష్ట్ర సిలబస్ ఆధారంగా తయారవుతాయి. అయినప్పటికీ, ప్రైవేట్ స్కూళ్లు వివిధ రకాల స్టడీ మెటీరియల్‌ను విక్రయిస్తున్నాయి. ప్రభుత్వ పుస్తకాలు రూ. 100-200 మధ్య లభిస్తాయి, ప్రైవేట్ స్టడీ మెటీరియల్ కంటే చాలా చౌకగా దొరుకుతాయి. అన్ని స్కూళ్లలో ఒకే సిలబస్‌తో చదువు సాగడం వల్ల విద్యార్థుల మధ్య అసమానతలు తగ్గుతాయి. ఎన్సీఈఆర్టీ పుస్తకాలు జాతీయ స్థాయిలో ఆమోదించబడినవి, నాణ్యమైనవి. అయితే రాజకీయ ఒత్తిడి, ప్రైవేట్ స్కూళ్ల లాబీయింగ్, బ్యూరోక్రాటిక్ నిర్లక్ష్యం వంటి అంశాలు ఈ నిబంధన అమలుకు అడ్డంకులుగా ఉన్నాయి.

**పల్నాడు జిల్లాలో స్థానిక సమస్యలు**

జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లు స్టడీ మెటీరియల్‌తో పాటు యూనిఫామ్‌లు, షూస్, బెల్ట్‌లను కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు, రైతులు, కూలీలు ఈ ఆర్థిక భారాన్ని భరించలేకపోతున్నారు. ఉదాహరణకు నరసరావుపేటలో తల్లిదండ్రులు తమ ఇద్దరు పిల్లలకు స్టడీ మెటీరియల్ కోసం ఏటా రూ. 17,000 వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు లేనందున సమస్య కొనసాగుతోంది.

**పరిష్కార మార్గాలు**


ఎన్సీఈఆర్టీ లేదా రాష్ట్ర పాఠ్యపుస్తక నిగమం పుస్తకాలను తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది. స్టడీ మెటీరియల్ ధరలు, నాణ్యతను పర్యవేక్షించే స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంది, తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే ఉచిత లేదా చౌకైన పుస్తకాల గురించి అవగాహన కల్పించాల్సి ఉంది. స్కూళ్ల అధిక ధరలపై ఫిర్యాదు చేసేందుకు ఆన్‌లైన్ వేదికను ఏర్పాటు చేయాలి, దీనిపై త్వరిత చర్యలు తీసుకోవాలి.

**దోపిడీని ఆపేదెవరు?**

ప్రైవేట్ స్కూళ్ల స్టడీ మెటీరియల్ దోపిడీని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత. తెలంగాణ ప్రభుత్వం 2017లో అచార్య తిరుపతిరావు కమిటీ సిఫారసుల ఆధారంగా ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టింది, కానీ స్టడీ మెటీరియల్ ధరలపై ఇంతవరకు స్పష్టమైన చర్యలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇలాంటి చర్యలు అవసరం. పల్నాడు జిల్లాలో స్థానిక విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించాలి. ప్రభుత్వం త్వరిత చర్యలు తీసుకోకపోతే, మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఆర్థిక భారం మరింత తీవ్రమవుతుంది. పల్నాడు జిల్లాతో సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల స్టడీ మెటీరియల్ దోపిడీ కోట్లాది రూపాయల వ్యాపారంగా మారింది. ఎన్సీఈఆర్టీ పుస్తకాలను తప్పనిసరి చేయడం, సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యను అరికట్టవచ్చు. ప్రభుత్వం, విద్యాశాఖ, స్థానిక అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.



## నేడు కొండ పైకి వాహనాలకు అనుమతి లేదు : సిఐ శోభన్ బాబు



**వినుకొండ మేజన్ న్యూస్ :** శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆర్టీసీ బస్సు లోనే కొండపైకి చేరుకుంటాన న్నారని... భక్తులు, ప్రజలు కూడా బస్సు ల ద్వారా కొండపైకి చేరుకోవాలని సిఐ సూచన చేశారుకవరేజి నిమిత్తం మీడియా మిత్రులకు రెండు నాలుగు వీలర్స్ వాహనాలు వెళ్ళవచ్చని తెలియజేశారు. వినుకొండ పట్టణంలో జూలై 6 వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తోలి ఏకాదశి, వినుకొండ కొండ పై వేంచేసి ఉన్న శ్రీ గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి తిరునాళ్ల వేడుకలు జరగనున్నాయి... ఈ నేపథ్యంలో కొండపైకి వెళ్లే భక్తులు, ప్రజలు ఆర్టీసీ బస్సు, నడక ద్వారా నే కొండపైకి చేరుకోవాలని కార్లు, జీపు లు, ద్విచక్ర వాహనాలు, ఎటువంటి ప్రైవేటు వాహనాలకు అనుమతులు లేవని... శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కూడా ఆర్టీసీ బస్సు ద్వారా నే కొండపైకి చేరుకుంటానన్నారని ... కావున భక్తులు, ప్రజలు తమ యొక్క వాహనాలను ఘాట్ రోడ్డు సమిపంలో పార్కింగ్ చేసుకుని ఆర్టీసీ బస్సు ల ద్వారా నే కొండపైకి చేరుకోవాలని సిఐ శోభన్ బాబు సూచించారు.